ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి


బచ్చన్నపేటలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి


బచ్చన్నపేటలో పల్లాకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి 'పల్లా'

బచ్చన్నపేట: ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేసీఆర్ తనపై నమ్మకంతో ఇక్కడకు పంపించారని.. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాల్‌నగర్, బచ్చన్నపేట, ఆలింపూర్, వీఎస్‌ఆర్ నగర్, బండనాగారం, కట్కూర్‌లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు. డప్పు చప్పుళ్లు, బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో మహిళలు పల్లాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతు బంధు సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ తాటికొండ రాజయ్యతో కలిసి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని ఊరు.. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని అన్నారు. ఈ ప్రాంత వాసిగా ఇక్కడి సమస్యలు అన్ని తెలుసునని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలను చెబుతున్నారని, తప్పకుండా ఆ పనులను సొంత నిధులతో చేయిస్తానని తెలిపారు. రైతు రుణ మాఫీ, పంట నష్ట పరిహారానికి సీఎం కేసీఆర్ నిధులను విడుదల చేసినా రాకుండా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో నిలిచిపోయాయన్నారు. ఎన్నికల తర్వాత తప్పకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో తాను దగ్గరుండి జమ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేసీఆర్ తనపై నమ్మకంతో ఇక్కడకు పంపించారని.. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

పలు గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, స్వామి, సునీత, కవిత, ఎంపీటీసీలు లలిత, నాయకులు ఉపేందర్‌రెడ్డి, నరేందర్, నర్సింహులు, చిట్టిబాబు, శ్రీశైలం, రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సు, రాజు, ఎల్లయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.


జనగామ: 3వ వార్డులో ప్రచారం చేస్తున్న నీలిమ


కిష్టంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న అనురాగ్‌రెడ్డి

ఇంటింటి ప్రచారం

జనగామ: పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం, పార్టీ వార్డు అధ్యక్షుడు దామెర రాజు, ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం కొమ్మూరి యువ సేన యూత్ నాయకులు సానికే శ్రీను, ఐల శేఖర్, శ్రీశైలం, మరో 25 మంది యూత్ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. 29వ వార్డు గుండ్లగడ్డలో కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, పొన్నాల లక్ష్మయ్య టీం ధర్మపురి శ్రీనివాస్, పంతులు ప్రభాకర్, చొల్లేటి వనజరెడ్డి, పూస వెంకట్ తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు కుమ్మర్ల 1355/07 సంఘం మద్దతు ఇస్తున్నట్లు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్యకు లెటర్ ఇచ్చారు. 30వ వార్డు కాంగ్రెస్‌కు చెందిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేకల స్వామి, ఉపాధ్యక్షులు బొట్ల సిద్దులు, నర్సయ్య, భాస్కర్, క్రాంతి, రాములు, కృష్ణ, శివ, శ్రీకాంత్ కేసీఆర్ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. 3వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, కౌన్సిలర్ పగిడిపాటి సుధసుగుణాకర్ రాజుతో కలిసి పల్లా సతీమణి నీలిమ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

మద్దూరు(హుస్నాబాద్): తెలంగాణలో పదేళ్లుగా జరుగుతున్న అభివృద్ధిని చూసి జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రేబర్తి, వల్లంపట్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి కేవలం పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. మరో అవకాశం ఇస్తే ఐదేళ్లలో మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మల్లిపెద్ది సుమలత, బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట వెంకటరమణరెడ్డి, బాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరడం ఖాయం

జనగామ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరం ఖాయమని బీఆర్‌ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు. మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోదరుడు కరుణాకర్‌రెడ్డితో కలిసి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

పల్లా తనయుడి ప్రచారం

కొమురవెల్లి(సిద్దిపేట): బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి తనయుడు అనురాగ్ రెడ్డి మండలంలోని కిష్టంపేట, కొమురవెల్లి, పోసాన్‌పల్లి, గురువన్నపేట గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దప్ప, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, సార్ల కిష్టయ్య, శ్రీధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. పట్టణ పరిధిలోని వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి నాయకత్వంలో మహిళా నాయకులు ఇంటింటికి వెళ్లి కారు గుర్తుపై ఓటువేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు ఆధ్వర్యంలో యువకులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటువేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జనగామలో బీజేపీ గెలుపు ఖాయం


చేర్యాల మండలంలో మాట్లాడుతున్న ఆరుట్ల దశమంత్‌రెడ్డి


ఓటు అభ్యర్థిస్తున్న దశమంత్‌రెడ్డి

- బీజేపీ జనగామ అభ్యర్థి దశమంత్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): ఈ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని జనగామ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కడవేర్గు, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, నాగపురి, శభాష్ గూడెం, ఆకునూరు, రాంపూర్, కొత్త దొమ్మాట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామలో బీజేపీ గెలుపు ఖాయమని, యువత, మహిళలు, రైతులు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ సర్కారు చేసింది శూన్యమని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందన్నారు. ఆయుష్మాన్ భారత్, రైతుకు పెట్టుబడి, పంటలకు మద్దతు ధర, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్న బీజేపీకి ప్రజలు పట్టంకట్టాలన్నారు. ప్రచారంలో నాయకులు భైరవబట్ల చక్రధర్, బూరుగు సురేష్‌గౌడ్, బొంగోని సురేష్‌గౌడ్, కాశెట్టి పాండు, తౌట బాలరాజు, పోతుగంటి రాందాసు, తోకల ఉమారాణి, వడ్లకొండ సంజీవులు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ పేరుతో కేసీఆర్ మోసం

బంగారు తెలంగాణ పేరు చెప్పి మోసం చేసిన కేసీఆర్‌ని గద్దె దింపి, చెప్పింది చేసే బీజేపీని గెలిపించాలని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో జనగామ బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి మోసం చేసిన కేసీఆర్‌ను గద్దె దింపి, చెప్పింది చేస్తూ దేశంలో పారదర్శక పరిపాలన అందిస్తున్న బీజేపీని గెలిపించాలన్నారు. బీజేపీ మేనిఫెస్టో మహిళలు, రైతుకు అండగా నిలిచేలా ఉందని, దేశంలో మొట్టమొదటిసారిగా మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిగ్రీ చదివే ప్రతీ యువతికి ఉచితంగా ల్యాప్‌టాప్, పుట్టిన బిడ్డకు రూ.2 లక్షల డిపాజిట్, నామ మాత్రపు వడ్డీతో రుణాలు అందజేత తదితర పథకాలను బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. 30వ తేదీన జరిగే ఎన్నికలో కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి జనగామ బీజేపీ అభ్యర్థి దశమంత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చక్రధర్, సురేష్, ఉమారాణి, లక్ష్మారెడ్డి, రాందాసు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మల్లన్న, ఇందిర


పాంనూర్‌లో ఎన్నికల ప్రచారంలో సింగపురం ఇందిర

- పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి ఇందిర

రఘునాథపల్లి: ప్రజలను మోసం చేస్తున్న అవినీతి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని, కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మంగళవారం మండలంలోని చింతలగూడెం, వీరారెడ్డితండా, సోమయ్యకుంటతండా, మాధారం, నిడిగొండ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయా గ్రామాల్లో ఇందిరకు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే ఐదేళ్లపాటు అభివృద్ధి చేస్తూ రుణం తీర్చుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల వరలక్ష్మీనరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, నిడిగొండ, పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత జీవితాలను నాశనం చేసిన బీఆర్‌ఎస్

ఉద్యోగాలు కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర కూతురు ఆర్పిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో 500 బైక్‌లతో చేపట్టిన ర్యాలీలో ఆమె మాట్లాడారు.

నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలువదు

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి మోకాళ్లపై పాక్కుంటూ వచ్చినా ఘన్‌పూర్‌లో కాంగ్రెస్‌పై గెలవలేరని, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేస్తున్న ఒక ఆడబిడ్డను ఓడగొట్టేందుకు కేసీఆర్ ముగ్గురిని తోలిండని కాంగ్రెస్ నాయకుడు తీన్మార్ మల్లన్న అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ప్రచారంలో మంగళవారం ఘన్‌పూర్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ నిన్న బాతాల పోశెట్టి కేసీఆర్ వచ్చిపోయిండు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి గంగిరెద్దుల్లా కేసీఆర్‌కు పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీటీసీ సింగపురం దయాకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరకు వైఎస్సార్‌టీపీ మద్దతు

కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు ముసిపట్ల నరేష్‌బాబు ఆధ్వర్యంలో మద్దతు పలికారు.

బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే మన బతుకులు ఆగం

మరోసారి మోసపోయి బీఆర్‌ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మన బతుకులు ఆగమైతాయని, ఓటర్లు ఆలోచించి ఓట్లు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పాంనూర్, శివునిపల్లి గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

జనగామను నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా


జనగామ: పట్టణంలో ప్రచారం చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి


జనగామ: వృద్ధురాలిని ఓటు అడుగుతున్న కొమ్మూరి

- రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తాం
- స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ: జనగామ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నెహ్రూపార్క్ నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు కొమ్మూరి గడపగడపకు ప్రచారం చేపట్టారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలతో పాటు బీసీ డిక్లరేషన్ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జనగామ అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానన్నారు. సిద్దిపేట రోడ్డులోని రంగప్ప చెరువును స్థానిక ప్రజలు, పిల్లలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు పర్యాటక ప్రాంతంగా మారుస్తామని చెప్పారు. బతుకుదెరువు కోసం ఈ ప్రాంత నిరుద్యోగులు రోజువారీగా హైదరాబాద్‌కు వెళ్తున్నారని, వారికి ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జనగామలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి ఉంటుందన్నారు. పట్టణ ప్రజలకు ప్రతిరోజు చీటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్ నుంచి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. 30 వార్డుల పరిధిలో డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం చూపించే విధంగా అండర్ డ్రెయినేజీ పనులు పూర్తి చేసి, ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామన్నారు.

జనగామ ఐకాన్‌గా మారుతుంది..

జనగామ జిల్లా కేంద్రాన్ని రాష్ట్ర ముఖ చిత్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చేలా పక్కా ప్రణాళికతో ముందకు వెళ్తామన్నారు. సుందరీకరణ , వార్డుల సమ స్యలు, పార్కుల పునరుద్ధరణ తదితర పనులను క్రమక్రమంగా పూర్తి చేస్తూ, ఆదర్శంగా మారుస్తామని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు.


జనగామ: ఇంటింటి ప్రచారం చేస్తున్న దివ్య

పథకాలపై అవగాహన..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరిస్తూ పార్టీ కేడర్‌తో కలిసి ముందుకు సాగారు. ఫుట్‌పాత్, వ్యాపార సంస్థలు, కుటుంబాల వద్దకు వెళ్లి ఈ సారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, గడపగడపకు ప్రచారంలో భాగంగా పలు వ్యాపార సంస్థల యజమానులు కొమ్మూరిని సత్కరించారు. అలాగే టీడీపీ సీనియర్ లీడర్ గడ్డం కృష్ణ కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

14వ వార్డులో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కొమ్మూరి కోడలు దివ్య ప్రశాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె వెంట అండాలు, కౌన్సిలర్ జక్కుల అనిత, విజయ లక్ష్మి, ముని బేగం , కుకట్ల సుజాత ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచ రాములు, మల్లారెడ్డి, దయాకర్ రెడ్డి, శివరాజ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాగపురి

హైదరాబాద్ గాంధీ భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నేత నాగపురి రాజలింగం గౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం రాజలింగం మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీలో విలువలు లేవన్నారు. జనగామలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.


నర్మెటలో ప్రచారం చేస్తున్న కొమ్మూరి అరుణ

అవకాశమివ్వండి.. అభివృద్ధి గ్యారంటీ

నర్మెట: నర్మెట మండలం జెడ్పీటీసీగా రాజకీయ భిక్షపెట్టింది.. ఇదే మండల ప్రజల దయతోనే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు.. ఆయన చేసిన అభివృద్ధి అందరికి తెలుసు.. ఒక్క అవకాశమివ్వండి మరింత అభివృద్ధి గ్యారంటీ అని కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమని అరుణ అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలకేంద్రంలో మంగళవారం ప్రచారం నిర్వహించిన ఆమె పార్టీశ్రేణులతో వాడవాడలా తిరుగుతూ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులతో మమేకమై ప్రతాప్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంతోపాటు మాన్‌సింగ్‌తండాకు చెందిన 20 మంది యువత కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కల్యాణం మురళి, సర్పంచ్ కుంటి జగన్, ఉపసర్పంచ్ బాల్ సింగ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు పాతూరి సుగుణమ్మ పాల్గొన్నారు.

మన ప్రాంత నాయకుడిని గెలిపించుకుందాం..

బచ్చన్నపేట: అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలి

జనగామ రూరల్: పెట్టుబడిదారుకుల కొమ్ము కాస్తూ పేదలను పట్టించుకోని పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని, ఓటు అడిగే హక్కు సీపీఎంకే ఉందని.. ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలిలని సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ అన్నారు. మంగళవారం మండలంలోని గానుగుపహాడ్‌లో సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల కోసం నిత్యం పని చేస్తున్న మోకు కనకారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. సాంబరాజు యాదగిరి, సాంబరాజు యాదగిరి, బోడ నరేందర్,పోత్కనూరి ఉపేందర్, బాలరాజు, శ్రీరాములు, యాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దోచుకోవడం, దాచుకోవడమే కాంగ్రెస్ నైజం


విలేకరులతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి


కడియం శ్రీహరితో గౌడ సంఘం నాయకులు

- బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా అని.. దోచుకోవడం, దాచుకోవడం ఆపార్టీ నేతల నైజమని బీఆర్‌ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్‌లో సోమవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సీఎం సభ దిగ్విజయంగా జరిగిందని, 70వేల మందికి పైగా ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరయ్యారని, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రచారం అంతా సోషల్‌మీడియా ద్వారానే జరుగుతుందని, గ్రామాల్లో వారి ప్రచారానికి స్పందన లేదన్నారు. లింగంపల్లి–మల్కాపూర్ రిజర్వాయర్ ప్రసక్తే లేదని, రద్దయిందని, ఆ భూములకు లిఫ్ట్ ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. సభలో సీఎం కేసీఆర్ దేవాదుల ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారని, లింగంపల్లి రిజర్వాయర్ అవసరం లేదని సీఎంకు చెప్పామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి బ్రహ్మాండగా 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలంటాడని, కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ తమ రాష్ట్రంలో ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని చెబుతున్నారన్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్‌ఎస్ కావాలా, 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా ప్రజలు తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధిలో నియోజకవర్గం మళ్ళీ పదేళ్ల వెనక్కి పోతుందని, నియోజకవర్గ అభివృద్ధిపై, సమస్యలపై తనకు పరిపూర్ణమైన అవగాహన ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిర గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి మళ్లీ నియోజకవర్గానికి రాలేదని, ఐదేళ్ల తర్వాత ఎన్నికల కోసం వచ్చిందని తెలిపారు. కడియం ఫౌండేషన్ ద్వారా దళిత బిడ్డలను చదివిస్తున్నానని, కరోనా సమయంలో ఐదు వేలమందికి పైగా సహాయం చేశానన్నారు. అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, చేపూరి వినోద్, రాపోలు మధుసూదన్ రెడ్డి, తాటికొండ సురేష్‌కుమార్, రజాక్‌యాదవ్, నీల గట్టయ్య, బూర్ల శంకర్, మాచర్ల గణేష్, నర్సింహులు, ఏ.బాలరాజు, ఫాతికుమార్ ఉన్నారు.

కడియం శ్రీహరికే గౌడసంఘం మద్దతు

ప్రస్తుత ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికే తమ సంపూర్ణ మద్దతు అని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజుగౌడ్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద గౌడ సంఘం నాయకులు కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవతో పనిచేశారని, తమ గౌడ కులస్తుల మద్దతు బీఆర్‌ఎస్ పార్టీకి, కడియం శ్రీహరికి ఎల్లవేళలా ఉంటుందన్నారు. గౌడ సంఘం నాయకులు ఇల్లందుల నరేష్, పులి శ్రీను, వంగ శ్రీను, మాచర్ల రఘురాములు, గట్టు రమేష్, చేరాలు, సుదర్శన్,ర సుధాకర్ పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతున్న నాయీబ్రాహ్మణులు

ధర్మసాగర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు ధర్మసాగర్, వేలేరు మండలాల గౌడ కులస్తులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. రెండు మండలాల గౌడ కులస్తులందరూ కడియం శ్రీహరి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

లింగాలఘణపురం: బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతూ మంగళవారం మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణులు ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తెలిపించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని చెప్పారు. వీరిలో లింగాల వెంకటేశ్, లక్ష్మీనారాయణ, ఆదిత్య, యాకన్న, సత్యనారాయణ, వేణు, సతీష్, హరినాథ్, క్రాంతి ఉన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం

నర్మెట: ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సంక్షేమపథకాల అమలు సాధ్యమని కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగా రావు, బక్క నాగరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం మండల కేంద్రంతోపాటు, హన్మంతాపూర్, గండిరామారంలలో ప్రచారం నిర్వహించిన వారు ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతీ కుటుంబం లబ్ధిపొందుతున్నదని తెలిపారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాభివృద్ధి ప్రజలు సహకరించాలని కోరారు. పరశురాములు, శ్రీనివాస్, మహమ్మద్ షఫీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.